www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 19, జూలై 2024 పేజీలు: 04



# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం





- రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి
- పాలకుర్తిలో సంబరాలు చేసుకున్న రైతులు
- హరీష్.. రాజీనామాకు సిద్ధమా: ఝాన్సీరెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 18:

ఎన్నికల ముందు 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి అందులో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసి చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ప్రజల ఆదరాభిమానాలు ఆశీ ర్వాదాలు పొందుతున్న ఘనత సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకే దక్కిందని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మిగతా 2లో..



## ప్రాణాలు తీస్తున్న గుంతలపై ప్రత్యేక నజర్ పెట్టాలి

- జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్

వివరాలు మెయిన్ 3వ పేజీలో..



# తోటి రిపోర్టర్‌కు ఫోకస్ న్యూస్ బృందం ఆర్థిక సాయం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి భామిని రఘుపతి, (నేటి ఫోకస్ న్యూస్) జులై 18:

గత నాలుగైదు రోజుల నుండి నాగర్ కర్నూల్ జిల్లా ఫోకస్ టీవీ ఛానల్‌లో పనిచేస్తూన్న మంతటి రమణకు తెలంగాణ రాష్ట్ర నేటి ఫోకస్ న్యూస్, టీవీ ఛానల్ ఎడిటర్ మంకలి తరుణ్ స్పందించి ఎవరు అదర్య పడొద్దని మేమున్నామంటు ముందుకొచ్చి రాష్ట్ర కోఆర్డినేటర్ల బృందం బామిని రఘుపతి, చారకొండ వెంకటేష్ లు గురువారం మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 19, జూలై 2024






# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచర మంత్రివర్గంతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల రుణమాఫీపై రైతుల నుండి వస్తున్న అభిప్రాయాలను వారి ఆనందాలను వినేందుకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు తొర్రూర్ మండల పరిధిలోని మాటేడు గ్రామంలో గల రైతుల ఆనందాన్ని పంచుకునేందుకు రైతు వేదిక వద్దకు వస్తున్న సందర్భంగా వారికి రైతులు స్వాగతం పలికిన అనంతరం రైతులు ఏర్పాటుచేసిన ఎడ్లబండ్ల ర్యాలీలో వారు పాల్గొని స్థానిక ప్రజలకు అభివాదం చేస్తూ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ లో పాల్గొని



రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్న విషయాలను ఆసక్తిగా సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి కాస్త అటు ఇటు లేట్ అయిన ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అందులో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసి మాట తప్పని మడమ తిప్పని నేతగా సీఎం రేవంత్ రెడ్డి నిరూపించుకున్నారన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపు మరో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తుందని తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని ప్రజాసంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. 2 లక్షల రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాటను నిలబెట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని వారు సవాల్ విసిరారు. అనంతరం రైతు వేదిక వద్ద చెట్లు నాటిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ముత్తినేని సోమేశ్వరరావు,కొడకండ్ల మండల ఇంచార్జ్ గంజి ప్రసాద్ రెడ్డి విజయ పాల్ రెడ్డి, జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ముద్ద%శీ% విక్రమ్ రెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, ధారావత్ సోమన్న, కల్వకొలను జనార్ధన్ రాజు, కల్వకొలను సురేందర్ రాజు,దినేష్ రాజు,కాందాడి అచ్చిరెడ్డి,మహ%శీ%కాళీ అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు అన్నదికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తోటి రిపోర్టర్‌కు ఫోకస్ న్యూస్ బృందం ఆర్థిక సాయం..

(మొదటిపేజీ తరువాయి..)

హైదరాబాదులోని మలక్ పేట యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మంతటి వెంకటరమణ పరామర్శించి తోటి సహచరునిగా రూ. 5000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. తోటి సహచరుడు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి తొందరగా కోలుకునే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నేటి ఫోకస్, టీవీ ఛానల్ బృందం పాల్గొన్నారు.





## శివ పంచాక్షరి జప యజ్ఞంలో జన సందోహం..



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 18:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట వీరశైవ సమాజం చౌకీమట్టం శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న సామూహిక ఇష్ట లింగార్చన మరియు శివ పంచాక్షరి మహా మంత్ర కోటి జపయజ్ఞం ప్రవచన అమృత కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు ఉదయము ఇష్ట లింగార్చనలు మరియు జప యజ్ఞం సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో రోజురోజుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. సాయంకాలము ప్రవచన కార్యక్రమంలో ష.బ్ర 108 శ్రీ సోమలింగ శివాచార్య మహాస్వామి వారు ధార్మిక సందేశం లో భాగంగా ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రము ఎంతో గొప్పదని ఒకమారు పలికిన యముడు దరిచేరోడు, మనశ్శాంతి ఆధ్యాత్మిక చింతన అన్ని కలుగుతాయని అన్నారు. ప్రవచన కర్తగా పాల్గొన్న డాక్టర్ మహంతయ్య స్వామి గారు వీరశైవ ధర్మం ఎంతో గొప్పదని అందులో ఇష్ట లింగం ధారణ గొప్ప అవకాశం అని సందేశాన్ని అందించారు. మరో వక్త నల్ల బసవరాజ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి దైవచింతన అవసరమని జపత పాలు ఎంతో ముక్తిని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు చీలా మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మరియు కార్యవర్గ సభ్యులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి శివాచార్య మహా స్వాములను మరియు భక్తులను జగద్గురువు గారి సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. సమాజంలో భక్తిని మరింత పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక మైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని భక్తులు కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.






## ఫోన్లో వచ్చే మెసేజ్ పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

### :ఎస్సై వెంకట్ రెడ్డి

### రైతుల ఖాతాలను లింక్స్ పంపి హ్యాక్ చేసే అవకాశం ఉంది జాగ్రత్త

సిర్గాపూర్ జులై 18 (పోకస్ న్యూస్ పాతినిధి

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ప్రజలకు బుధవారం ఓ ప్రకటనలో ఎస్సై వెంకట్ రెడ్డి ముందస్తు సూచన జారీ చేశారు. ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు కొత్త ఎత్తుగడతో బ్యాంకు పేరిట వాట్సాప్ యాప్ లో బ్యాంకు లోగో తో అప్లికేషన్ ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్సాప్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది. అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళు తుంది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా బ్యాంకు ఖాతాలోని డబ్బులు దోచేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదైనా అప్లికేషన్ ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఒక వేళ మీ వాట్సాప్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యాలని అన్నారు. ఎవరైనా ఏదైనా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా ఒ1930 కు కాల్ చెయ్యండి లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సైబర్-క్రైమ్. గవ్.ఇన్ (www.cybercrime.gov.in)లో రిపోర్ట్ చెయ్యాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

## సిర్గాపూర్ రైతువేదికలో రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం

సిర్గాపూర్ జులై 18 ఫోకస్ న్యూస్ పాతినిధి :



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ 2024 మొదటి విడత (లక్ష లోపు) నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ గౌరవ ముఖ్య మంత్రి రవంత రెడ్డి గారు రైతులతో ముఖాముఖిగా మాట్లాడి రుణమాఫీ పై వారి అభిప్రాయాలు తెలుసు కోవడం జరిగింది. బదులుగా రైతులు ఏక కాలంలో రెండు – లక్షల రుణమాఫీ పట్ల సంతోషం వ్యక్త పర చడం జరిగింది. తదుపరి ముఖ్యమంత్రి చేతుల మీదు గ నిధులు విడుదల కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొనడం జరిగింది. సిర్గాపూర్ రైతు వేదిక యందు 17 గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో సిర్గాపూర్ విస్తరణ మండల వ్యవసాయ అధికారి దారా శశాంక్, అధికారులు రఘునాథ్, చారి, శ్వేత, పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు





### రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 18

జిల్లా కేంద్రం లో గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్,లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని,

ప్రభుత్వ నిబంధనల మేరకు

ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు,తేదీ . 12డిసెంబర్,2018, లేదా ఆ తరువాత మంజూాయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని,

మొదటి విడత 1, లక్ష వరకు,

రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు, ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు, జిల్లాలోని సుమారు (62) బ్యాంకులు, సహకార శాఖ (6) బ్యాంకులు, (18 ) సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు , జి సుమలత, ఏఎస్ఓ, 7036081844,సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902, ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించాలని సూచించారు, ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య ,బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

# రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం

మాడుగులపల్లి / జూలై 18 : (నేటి ఫోకస్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత, ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో భాగంగా అతి ముఖ్యమైన రెండు లక్షల రూపాయల రైతు ఋణ మాఫీ లో భాగంగా మొదటి విడత గా ఒక లక్ష రూపాయల లోపు ఋణం ను మాఫీ చేస్తూ అట్టి డబ్బులను రైతుల అకౌంట్ లో నేరుగా జమ చేసిన సందర్భంగా చిరుమర్తి క్లస్టర్ లోని ఎనిమిది గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు చిరుమర్తి రైతువేదిక లో సమావేశం ఐయ్యి, మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఫోటో కి, గౌరవ మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ లక్ష్మారెడ్డి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాలకు చెందిన తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎం.పీ.టీ.సీ లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఐన గడ్డం పురుషోత్తం రెడ్డి, గ్యారకుంటపాలెం లక్ష్మారెడ్డి, దాచారం జానయ్య, ఇందుగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్, చెరువుపల్లి సైదిరెడ్డి, అబంగాపురం జానయ్య, యల్లయ్య, చిరుమర్తి ప్రసాద్, పాములపహాడ్ తోట సత్తిరెడ్డి, రావు వెంకట్ రెడ్డి, బొమ్మకల్ శ్రీనివాస్ రెడ్డి, కల్వలపాలెం సతీష్, సీత్యతండ సైదానాయక్, తోపుచర్ల నిరంజన్, మంగ



యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

### - రెండు లక్షల ఋణ మాఫీ పై హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

మాడుగులపల్లి / జూలై 18 : (నేటి ఫోకస్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రూపాయలు మూడు విడతల్లో ఋణ మాఫీ ఇచ్చిన హామీ మేరకు



మొదటగా లక్ష రూపాయల లోపు ఋణ మాఫీ చేయడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాడుగులపల్లి మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో రైతులు బాణసంచాలు కాల్చి సీ.ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ దాసిరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గనిపల్లి మోహన్, శేఖర్ రెడ్డి, చంద్ర రెడ్డి, మస్తాన్ రామ్ రెడ్డి, యాదగిరి రెడ్డి, లక్ష్మారెడ్డి, రహిమాన్, జాన్ రెడ్డి, రాఘవరెడ్డి, ఎన్.రామిరెడ్డి, రవీందర్ రెడ్డి, కటకం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి రేవంత్‌రెడ్డి సర్కార్ పెద్దపీట

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి రైతుల శుభాకాంక్షల వెల్లువలు**

**-పీసీసీ డెలిగేట్ మాజీ జిల్లా అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్**



వనపర్తి ప్రతినిధి నేటి పోకస్ న్యూస్:
రైతుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట వేస్తుందని మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ మండల పరిధిలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ మొదటి లక్ష రూపాయల కార్యక్రమాన్ని రైతు రుణ మాఫీ వేడుకల మండల ఇన్చార్జి తైలం శంకర్ ప్రసాద్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. రైతులు తరపున ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శాలువాతో ఘనంగా స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పెద్దల ఆదేశానుసారం ప్రతి మండలానికి ఒకరిని ఇన్చార్జిగా నియమించి రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ విడుదల చేసిన దానిని రైతులతో కలిసి తిలకించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు రుణమాఫీ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని తెలిపారు. రైతులందరూ సంబంధిత బ్యాంకులకు వెళ్లి రుణమాఫీ అయిందా లేదా చూసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, ఆశన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ అధికారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ములుగు జిల్లా కలెక్టర్ జి. దివాకర్‌ని సత్కరించిన కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్

ములుగు. ( నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు) జులై 18
ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జి.దివాకర్ గారిని కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టుల సభ్యత్వం నమోదు ప్రారంభం

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 18



తెలంగాణా యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు (143) ల సభ్యత్వం నమోదు ను ప్రారంభించినట్లు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు తీగల కృష్ణారెడ్డి, టెంజు జిల్లా అధ్యక్షులు జలకం శేఖర్, లు తెలిపారు.గురువారం స్థానిక విశ్రాంతి భవనం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారం భించి,వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో ఉందని, మొదటి సారిగా అల్లం నారాయణ అధ్యక్షులు గా జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిధులు కేటాయించి జర్నలిస్ట్ లను ఆదుకున్న సంఘం అని చెప్పారు. జర్నలిస్ట్ ల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న జర్నలిస్ట్ లు సభ్యత్వం నమోదు, పాత సభ్యులు రెన్యూయల్ చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్,గజ్జెల వినోద్ రెడ్డి, ఇమ్మడి రాంబాబు, తాటి కొండ సదాశివరావు, సాదు సుమన్, బందు శ్రీధర్,ఆకుతోట యాకన్న, సిరికొండ విక్రమ్,గట్టు కిరణ్, పంతం సురేందర్, మహేష్,ఎండి అమిర్,యాజస్,అంకం సురేష్, రాయిశెట్టి ఉపేందర్,పూర్ణ, నాల్లం శ్రీనివాస్,మడిపేద్ది కార్తీక్,పొన్నోజు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో తోడుగా జనసేన పార్టీ



**పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు**

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 18
పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మండల కేంద్రానికి చెందిన గట్ల సతీష్ అనే జనసైనికుడు ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబానికి భరోసనిస్తూ జనసేన పార్టీ తరపున 25 వేల రూపాయల చెక్కును నేడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారికి అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తలకు భరోసా కనిపించే విధంగా పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న ప్రతి జనసైనికుడికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు అకస్మాత్తుగా వివిధ ప్రమాదాల్లో గాయపడితే వారి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదంలో మరణించిన జనసైనికుల కుటుంబానికి అండగా నిలుస్తూ ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు అధినేత పవన్ కళ్యాణ్ సొంత ఖర్చు తో హెల్త్ హెల్త్ ఇన్సూరెన్స్ చేపించి వారికి అండగా జనసైనికుల రక్షణ పార్టీ ద్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ రాష్ట్ర నాయకులు సాగర్ (%=ఖ%)నాయుడు గాద పృథ్వి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నాగేష్ నియోజకవర్గ నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి,రేగురు సాయికిరణ్ పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జూలై 18



మండల కేంద్రం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ మరియు కౌన్సిల్ మెంబర్స్ గురువారం కురవి మండల కేంద్రంలోని జరుగుతున్న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి బయలుదేరిన సిపిఐ నాయకులు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలోని జరుగుతున్న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి తొర్రూరు పట్టణ కేంద్రం నుండి దాదాపు 20 మంది ఈ యొక్క సమావేశానికి హాజరుకానున్నారు ఈ యొక్క సమావేశాలు రానున్న రోజుల్లో రాజకీయ ప్రజా కార్మిక సమస్యల పైన పోరాటాలకై ఈ యొక్క సమావేశం పడుతుందని అదేవిధంగా స్థానిక సంస్థల పూర్ లో సిపిఐ శ్రేణులకు దిశా నిర్దేశం చూపబడతాయని సిపిఐ నాయకులు ఆయా గ్రామాలలో,పట్టణ కేంద్రాలలో వార్డు సభ్యులుగా, సర్పంచ్ ఎంపీటీసీలు, మున్సిపల్ వార్డు కౌన్సిల్ సభ్యులుగాబరిలో ఉండేందుకు ఈ యొక్క కౌన్సిల్ సమావేశం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ మామిళ్ళపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్లయ్య, ఏఐటీయూసీ వెలిశాల ప్రభాకర్, నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు కోటగిరి యాకాంతం, సీనియర్ నాయకులు పబ్బోజు బ్రహ్మచారి , మంగళపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌కు సహకారం చేస్తా

**8వ వార్డులో పర్యటించిన శాసనసభ్యులు శ్రీ గణేష్**



ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్
కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని బొల్లారంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. అక్కడి సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సాయిబాబా మందిరంలో బాబాను దర్శించుకొని కంటోన్మెంట్ ప్రజలందరిని చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజలు వారి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ కు సహకారం అందిస్తా. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో బొల్లారంలో అభివృద్ధి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే శ్రీ గణేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... అభివృద్ధి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ కు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. సెంటర్ నిర్వాహకులతో కలిసి పిల్లలకు సీట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.